# ఓటు వజ్రాయుధం

- ఆర్డీవో బాలగణేషయ్య
- నియోజకవర్గంలో ఘనంగా ఓటరు దినోత్సవం



ఎమ్మిగనూరు ర్యాలీలో ఆర్డీవో, అధికారులు



గోనెగండ్లలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



బోడబండ గ్రామంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**ఎమ్మిగనూరు టౌన్, జనవరి 25:** ఓటు వజ్రాయుధమని ఆర్డీవో బాలగణేషయ్య పేర్కొన్నారు. శనివారం 10వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఉప్పర కళ్యాణ మండపంలో సభ నిర్వహించారు. ముందుగా ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ నూరుశాతం పోలింగ్ సాధించే లక్ష్యంతో ఎన్నికల సంఘం ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ఓటర్లు సేవాభావం ఉన్న ప్రతినిధులను స్వేచ్ఛగా, ప్రలోభాలకు గురికాకుండా ఓటు ద్వారా ఎన్నుకోవాలన్నదే ఎన్నికల సంఘం ముఖ్య ఉద్దేశమన్నారు. తహసీల్దారు వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుట్టా రంగయ్య పాల్గొన్నారు.

**బోడబండలో..**

బోడబండ గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎం రఘు విద్యార్థులు, గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ ఓటు హక్కుపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. వీఆర్వో శ్రీనివాసులు, అంగన్‌వాడీ కార్యకర్త దుర్గాదేవి, వైసీపీ నాయకులు వి.హనుమంతు, కె.హనుమంతు, గోవిందురాజులు, మధు, నగేష్ పాల్గొన్నారు.

**బాలికల కళాశాలలో:**

పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. అధ్యాపకులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ అధికారి హరికుమార్ మాట్లాడుతూ ఓటు హక్కుపై విద్యార్థులు ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. అధ్యాపకులు లక్ష్మయ్య, శ్రీనివాసరెడ్డి, రాగమంజరి, మల్లేశ్వరి, గంగావతి, నగేష్, విద్యార్థినులు పాల్గొన్నారు.

**గోనెగండ్ల:** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తహసీల్దార్ జయన్న, ఎంఈవో వినోద్‌కుమార్, హెచ్ఎం నాగరాజు కోరారు. శనివారం గోనెగండ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులచే గోనెగండ్లలో ర్యాలీ నిర్వహించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటరుగా గర్వించాలి ఓటు వేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. కొత్త ఓటరు తమ ఓటు హక్కుకోసం బీఎల్‌ఓలను సంప్రందించాలని సూచించారు. ఓటు హక్కుతో కలిగే ప్రమోజానాలను వివరించారు. వీఆర్వోలు, వలంటీర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఓటు పదునైన ఆయుధం..**

**ఎమ్మిగనూరు(అగ్రికల్చర్):** ప్రజాస్వామ్యంలో ఓటు పదునైన ఆయుధమని ఎస్ఎంఎల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మహబూబ్‌భాషా పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీమహయోగిలక్ష్మమ్మవ్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుంటే ప్రభుత్వం సమాజ శ్రేయస్సు చూసుకుంటుందని అన్నారు. సమాజ భవిష్యత్ యువకుల ఓటు హక్కు వినియోగంపై ఆదారపడి ఉందని అన్నారు. విద్యార్థులకు ఓటు హక్కు వినియోగం, ఓటు విలువపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ అధికారి హరీష్‌బాబు పాల్గొన్నారు.

**ఓటు హక్కు కలిగి ఉండాలి**

**ఎమ్మిగనూరు రూరల్:** వీఆర్వోల సంఘం నాయకురాలు మంజుల మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మిగనూరు మండలంలో శనివారం వీఆర్వోలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు జాతీయ ఓటరు దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందని అన్నారు. 18ఏళ్లు నిండిన యువతీ, యువకులకు ప్రభుత్వం ఉచితంగా ఓటరు కార్డులను అందజేస్తుందని తెలిపారు. వీఆర్వోలు నరసన్న, బలరాముడు, రాజశేఖర్‌గౌడు, లింగస్వామి, గోపాల్, వెంకటేశ్వర్లు, మాధన్న, వరలక్ష్మి, సుబ్బలక్ష్మి, రామేశ్వరమ్మ, రంగారెడ్డి, రాముడు, శ్రీనివాసులు, హఫీజ్, ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

# ‘ఓటు హక్కు’ సద్వినియోగం చేసుకోవాలి

**ఎమ్మిగనూరుటౌన్:** ఓటు హక్కు అమూల్యమైనదని, ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ బాలగణేషయ్య, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని ఉప్పర కల్యాణ మండపంలో శనివారం జతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. అంతకుముందు ఓటు ప్రాముఖ్యతను ప్ర జలకు తెలియజేస్తూ పట్టణంలో విద్యార్థులతో కలిసి వారు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటరు దినోత్సవంపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మున్సిపల్ మాజీ చైర్మన్ బుట్టారంగయ్య, తహసీల్దార్ వెంకటశ్వర్లుతో కలిసి వారు బహుమతులు అందజేశారు. 18సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. కార్యక్రమంలో డీటీ రాఘవేంద్ర, ఆర్‌ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు.



**బహుమతి అందజేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ బుట్టారంగయ్య, ఆర్డీఓ బాలగణేశయ్య**

**బాలికల కళాశాలలో:** జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని శనివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులతో అధ్యాపకులు ఓటు హక్కు సద్వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మయ్య, శ్రీనివాసరెడ్డి, రాగమంజరి, మల్లేశ్వరి, గంగావతి, రంగన్న, నగేష్, జితేంద్రనాథ్, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో :** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహబుబ్‌బాషా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హరీష్‌బాబు,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 26 January 2020
https://epaper.sakshi.com/c/48367030